క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామి దేవాలయ హుండీ లెక్కింపు



శ్రీవారి హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెల గూడలోని శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపును బుధ వారం నిర్వహించారు. జూన్ 5 నుంచి సెప్టెం బర్ 11వ తేదీవరకు 96 రోజులకుగాను హుం డీ ఆదాయం రూ.1,95,965లు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరే టర్ బొక్క రాజేందర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి, చింతపట్ల జ్ఞానే శ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

తుక్కుగూడ: పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం పీసీసీ కార్యదర్శి గోగికర్ జానకీరామ్ నగరంలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అగ్రనాయకత్వం రాష్ట్రం లో బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఇం దులో భాగంగా మహేశ్‌గౌడ్‌కు పీసీసీ బాధ్యతలు అప్పగించిందని, ఆయన నాయక త్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుం దని పేర్కొన్నారు.

వాదేముస్తఫా బస్తీలో అధికారుల పర్యటన



బస్తీలో పరిస్థితిని తెలుసుకుంటున్న కమిషనర్ వాణిరెడ్డి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరి ధిలోని వాదేముస్తఫా బస్తీలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఒకే కుటుంబంలో అక్కా, తమ్ముడు మృతి చెందిన విషయం సాక్షి పత్రికలో ప్రచురితం కావడంతో అధికారులు బుధవారం బస్తీలో పర్యటించారు. మున్సిపా లిటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి, యూపీ హెచ్‌సీ వైద్యులు బాధిత కుటుంబం నివాసం ఉన్న ఇంటికి చేరుకొని పరిసరాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వైద్యులు చికిత్స తీసు కున్న బాధితుల ఆస్పత్రి నివేదికలను సేకరిం చారు. ఇంటి పరిసర వీధుల్లో మున్సిపాలిటీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లారు. బస్తీలో చాలావరకు ప్రజలు విషజ్వరాలతో బాధపడు తున్న విషయం తెలుసుకున్న అధికారులు గురువారం స్థానికంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ అవకా శాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జగన్నాథ స్వామి ఆరాధనోత్సవాలు



మాదాయిపల్లి బాలీశ్వరిమాత ఆశ్రమంలో పూజలో భక్తులు

తలకొండపల్లి: మాదాయిపల్లిలోని బాలీశ్వరి మాత ఆశ్రమంలో బుధవారం జగన్నాథ స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వేద పారాయణం, సంకీర్తనలు, భజనలు, పురాణ పఠనం, గీత కావ్యాలు, తదితర పూజలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమ పీఠాధిపతి శంరయ్యగౌడ్, కార్యవర్గ సభ్యుడు, భక్తులు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మంచాల: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమా నికి కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ రమాకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చీదేడ్ గ్రామానికి చెం దిన తోడే ప్రభాకర్ కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.33 వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి సహకారంతో ప్రజలందరికి ప్రభుత్వ సం క్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో తిరుమలేశ్, శేఖర్‌రెడ్డి, మహేందర్, అనిల్, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

- బస్తీల్లో రోడ్లపై దర్శనమిస్తున్న చెత్తకుప్పలు
- ఇళ్ల మధ్య పారుతున్న మురుగు
- దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న బస్తీవాసులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



వాదేముస్తఫా బస్తీలో రోడ్లుపై పేరుకుపోయిన చెత్త



ఇళ్ల మధ్య పారుతున్న మురుగు

పహాడీషరీఫ్: అభివృద్ధిపరంగా అన్ని రకాల అడు గులు పడుతున్నా జల్‌పల్లి మున్సిపాలిటీ మాత్రం వానాకాలం అరిష్టాలు అధిగమించడం లేదు. గతం తో పోలిస్తే దాదాపుగా సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ దాదాపుగా అందుబాటులోకి వచ్చినా సిబ్బంది సమస్య మాత్రం ఇప్పటికీ తీరడం లేదు. ఎక్కడ లేని విధంగా వర్షాకాలం వచ్చిందంటే విషజ్వరాల కారణంగా మరణాలు సంభవించడం ఈ మున్సి పాలిటీలోనే పరిపాటిగా మారింది. ఐదారేళ్ల క్రితం ఏ విధంగా మరణాలు సంభవించాయో ఇప్పుడు కూడా అదే తరహాలో వెలుగుచూస్తుండడంపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ఉన్న సిబ్బందినే మున్సిపాలిటీగా మారినా యథావిధిగా కొనసాగిస్తే సేవలు ఎలా ముందుకు సాగుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మారని పాలకమండలి తీరు

28 వార్డులతో కూడిన జల్‌పల్లి మున్సిపాలిటీ కార్పొరేషన్ స్థాయికి ఏ మాత్రం తీసిపోని రకంగా ఉంటుంది. ప్రణాళికాబద్ధంగా లేకుండా రూపుది ద్దుకున్న ఈ పట్టణంలో సమస్యలు తిష్ట వేశాయి. ఇలాంటి మున్సిపాలిటీలో జనాభాకు అనుగుణం గా పారిశుద్ధ్య కార్మికులు దాదాపుగా 300 వరకు ఉండాల్సి ఉండగా ఒకప్పటి గ్రామ పంచాయతీల పరంగా ఉన్న 80 మందినే ఇప్పటికి వినియోగిస్తు న్నారు. యంత్రాల విషయం కూడా మూడు కొను గోలు చేస్తే మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మూలుగుతున్న పరిస్థితి నెలకొంది. మున్సిపా లిటీని స్వచ్ఛదనంలో ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకమండలి సభ్యులు ఇప్పటివరకు ఏ ఒక్క పర్యాయం కూడా సర్వసభ్య సమావేశంలో సిబ్బం ది పెంపు విషయం లేవనెత్తకపోవడం గమనార్హం.

బల్దియా అంటేనే అంతే..

వర్షాకాలం వేళ(మాన్‌సూన్ సీజన్) ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హెల్ప్ లైన్ నంబర్లను ప్రకటించి ఊదరగొడుతున్న జల్‌ప ల్లి మున్సిపాలిటీ అధికారుల తీరు క్షేత్రస్థాయిలో భిన్నంగా ఉండడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ఘటన జరిగితే ఆ సమీపం లోనే స్పందించి తాత్కాలిక చర్యలు తీసుకోవడం తప్పా అంతకుమించి ముందుకు నడవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. వాదే ముస్తఫా బస్తీలో ఒకే కుటుంబంలో అక్కా, తమ్ముడు డెంగీ కారణంగా మృతి చెందినా ఆ ఇంటి పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారే కాని.. బస్తీలో పేరుకుపో యిన చెత్త కుప్పలను కూడా తొలగించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.



పైకప్పు లేక ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

కనీసం పట్టించుకోరు



పేరుకే మున్సిపాలిటీలో నివాసం ఉంటున్నాం. మారుమూల గ్రామాల కన్నా అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. బిల్లుల కోసం తప్పా ఏ ఒక్కరూ కూడా తమ సమస్యలను పట్టించుకునేందుకు రావడం లేదు. వర్షాకాలం వచ్చిందంటే మా బస్తీలో మరణ మృదంగాలు మోగడం తరచూ చూడాల్సి వస్తోంది. మా పక్క వీధిలో అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడడం తమను తీవ్రంగా కలచివేస్తోంది.

– కాసీంబీ, వాదే ముస్తఫా

అధికారుల అలసత్వంతోనే..



గతంతో పోలిస్తే ఈ బస్తీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడినా అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదు. కొద్దిమేర మిగిలిన సీసీరోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన జరిగి ఆరునెలలు దాటు తున్నా పనులు ప్రారంభించడం లేదు. దీనికి తోడు ఎప్పటికప్పుడూ దోమల నివారణ కోసం కోసం ఫాగింగ్ చేయడంతో పాటు చెత్తా చెదారాలను తొల గించి బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సిన బాధ్యత మున్సిపా లిటీ అధికారులపై ఉంది.

–షేక్ అఫ్జల్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు: మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహేశ్వరంలో వైద్య కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించడంపై హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కందుకూరు మండలంలో కళాశాల నిర్మాణానికి రూ.176 కోట్లు కేటాయించామని భవనాన్ని నిర్మించి వచ్చే విద్యా సంవత్సరం వరకు ఇక్కడే తరగతులను ప్రారంభిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. మహేశ్వరం, జల్‌పల్లి ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ మండల అధ్య క్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జి.లక్ష్మినర్సింహరెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిర, సీనియర్ నాయకులు దేవేం దర్, రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శేఖర్‌గుప్తా, శ్రీనివాస్, దామోదర్‌గౌడ్, వెంకటేశ్, రాజశేఖర్‌రెడ్డి, కుమార్, కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, దర్శ న్‌రెడ్డి, దేవీలాల్, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాలకిషన్, తదితరులు

హుడాకాంప్లెక్స్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై నిరసనగా ఢిల్లీలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న బహిరం గ సభకు మద్దతుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బేర బాలకిషన్ ఆధ్వర్యంలో బుధవారం సరూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని 50 లక్షల మాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ ప్రయత్నించినా తీవ్రం గా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో ఎస్సీ కులగణన చేపట్టి ఇప్పుడున్న 15 నుంచి 20 శాతం రిజర్వేషన్లు పెంచాలని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. దళితులను విడగొట్టేందుకే మనువాద ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని తెలి పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పెరికే కృష్ణప్ర కాశ్, గంగం శివకుమార్, నాలుకల నర్సింగ్‌రావు, తునికి పద్మారావు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ



మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం ఆదిబట్ల మున్సిపాలిటీ కార్యా లయం వద్ద ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో రుణమాఫీ కుటుంబ నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లోని రైతులు నేరుగా విచ్చేసి తమ కుటుం బ సభ్యుల వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నిరంజన్‌రెడ్డి మా ట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రంలో అర్హులైన రైతులం దరికీ రుణమాఫీ చేయడం చాలా గొప్ప విషయమ న్నారు. రూ.2లక్షల లోపు రుణాలున్న రైతులందరికీ మాఫీ చేశామన్నారు. సాంకేతిక కారణాల వల్ల కొంద రికి మాఫీ కాలేదన్నారు. అందుకే అధికారులు గ్రామా లకే వెళ్లి రైతులనుంచి అవసరమైన సమాచారాన్ని, ఫి ర్యాదులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి విద్యాధరి,ఏఈ ఓ శ్ర వణ్‌కుమార్,చాణక్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

తలకొండపల్లి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని వైద్యులు పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెం కటేశ్, డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్ నేతృత్వంలో హైదరాబాద్ కామినేని హస్పిటల్, ఆమనగల్లు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 252 మంది రోగులకు బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ ఫీవర్, తదితర తాత్కాలిక వ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషిత నీటి నివారణకు క్లోరినే షన్ లేదా కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ లలిత, మాజీ ఎంపీటీసీ సునీత, ఆంజనేయులు, నిరంజన్, టెంపుల్ చైర్మన్ అంజిరెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసలు కావద్దు

ఇబ్రహీంపట్నం: చెడు వ్యసనాలకు బానిసలు కావ ద్దని, గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ నాగరాజు, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె. భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ వద్దు–ఆరోగ్యమే ముద్దు అనే అం శంపై ఇబ్రహీంపట్నం ప్రభుత్వ గురుకుల పాఠశా లలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ నేటి విద్యార్థి, యువతపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల మేధస్సు, ఆలోచనలు సమాజ అభివృ ద్ధివైపు ఉండేవిధంగా చదువుకోవాలన్నారు. నేడు సమాజంలో యువత, విద్యార్థులు వివిధ వ్యసనా లకు బానిస అవుతున్న పరిస్థితులు నెలకొన్నాయ న్నారు. ప్రతిఒక్కరికీ గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని సూచించారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్, కార్యదర్శి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జగన్, ఉపా ధ్యక్షుడు జంగయ్య, శ్రీకాంత్, వంశీ, తరంగ్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ నాగరాజు

ఘనంగా గణనాథుడి పూజలు



లేమూరులో వినాయకుడి పూజలో పాల్గొన్న కేఎల్ఆర్‌కు జ్ఞాపిక అందిస్తున్న గ్రామస్తులు



బడంగ్‌పేట్: బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కందుకూరు: మండల పరిధిలోని లేమూరులో గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినా యక మండపం వద్ద బుధవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి తదిత రులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణాప్రతాప్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండీ.అఫ్జల్‌బేగ్, నాయకులు మూల హన్మంత్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, కంబా లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మంచాల భాస్కర్, ఎండీ.అ ఖిల్, ఎండీ.రహీం, మూల ఇంద్రారెడ్డి, గూడూరు మధూకర్‌రెడ్డి, గుల్వి దేవేందర్, ఎలుక సుధాకర్ రెడ్డి, బావిరెడ్డి, చిత్తరి లక్ష్మయ్య, మంచాల దర్శన్, కిషన్, మంచాల వెంకటయ్య, కత్తుల సైదులు, గం గరి జంగయ్య, జైత్వారం నర్సింహ, మంచాల రాములు, డప్పు నర్సింహ, మంచాల యాదయ్య, చింతకింద విక్రమ్, రాములు, దేవేందర్, మైసయ్య, శంకరయ్య, శేఖర్, భాస్కర్, మహేందర్, పోచయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

తుక్కుగూడ: గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉం డాలని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. బుధ వారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామం లోని ప్రతిష్ఠించిన గణేశుడికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.